
పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 ఆదివారం 30-08-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## 'నిప్పుతో చెలగాటం ఆడొద్దు'.. బ్రిటన్‌కు రష్యా స్ట్రాంగ్ వార్నింగ్

- ఉక్రెయిన్‌కు బ్రిటన్ క్షిపణి టెక్నాలజీ
- దీనిపై తీవ్రంగా స్పందించిన రష్యా
- బ్రిటన్ సైనిక స్థావరాలపై దాడి చేస్తామంటూ సంకేతాలు
- బ్రిటన్, ఫ్రాన్స్ 'నిప్పుతో చెలగాటం' ఆడుతున్నాయని వ్యాఖ్య
- ఉక్రెయిన్‌లో స్టార్మ్ షాడో తయారీకి మార్గం సుగమం



ఉక్రెయిన్‌కు బ్రిటన్ అందిస్తున్న సైనిక సాయం మరింత పెరగడంపై రష్యా తీవ్రంగా స్పందించింది. బ్రిటన్, ఫ్రాన్స్ తీరు ప్రమాదకరంగా మారుతోందని హెచ్చరించింది. తమ దేశానికి చెందిన స్టార్మ్ షాడో క్షిపణులను ఉక్రెయిన్‌లోనే తయారు చేసుకునేలా బ్రిటన్ సాంకేతిక పరిజ్ఞానం- మిగతా 2 లో

## నేపాల్‌లో జల ప్రళయం.. 547కి చేరిన మృతుల సంఖ్య

- నేపాల్‌లో ఆకస్మిక వరదలు
- వందల మంది గల్లంతు, కొనసాగుతున్న గాలింపు చర్యలు
- భోటేకోషి నదిలో పెరుగుతున్న నీటిమట్టంతో సహాయక చర్యలకు ఆటంకం
- హిమానీనదం కూలడమే ఈ పెను విపత్తుకు కారణమని అనుమానం
- నేపాల్, చైనాతో పాటు పలు దేశాలు సహాయక చర్యల్లో భాగస్వామ్యం



నేపాల్-టిబెట్ సరిహద్దులోని హిమాలయ ప్రాంతంలో సంభవించిన ఆకస్మిక వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో నేపాల్‌లో మరణించిన వారి సంఖ్య 547కి పెరిగినట్లు అధికారులు ధృవీకరించారు. - మిగతా 2 లో

### తండ్రి పేరు సవరణకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు 'సర్' నోటీసులు



- తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు జారీ
- ఓటర్ల జాబితాలో తండ్రి పేరు తప్పుగా ఉండటమే కారణం
- సర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల అందజేత
- పేరు సవరణ కోసం పత్రాలు సమర్పించిన మంత్రి

తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం - మిగతా 2 లో

## తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర

# ఇంటర్ అర్హతతో 15,982 పోస్టుల భర్తీ

- సెప్టెంబర్ నాటికి నియామకాలు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం
- ఇంటర్ పాసైన వారు అర్హులు, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక
- ఎంపికలో ఇంటర్ మార్కులకు 70 శాతం వెయిటేజీ
- రెండు జోన్ల పరిధిలో టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీ



2లో

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్

### వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది



- సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందన్న కవిత
- అనారోగ్యంతో బాధపడుతున్న కార్మిక కుటుంబాలకు న్యాయం చేయడం లేదని మండిపాటు
- ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక

కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన - మిగతా 2 లో

### అమెరికా నుంచి 'ఫైర్ అండ్ ఫర్గెట్' జావెలిన్ క్షిపణుల కొనుగోలుకు భారత్ మొగ్గు



- జావెలిన్ యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతున్న భారత్
- ఆటోమేటెడ్ గైడెన్స్ మెకానిజంతో పని చేసే జావెలిన్ క్షిపణులు
- భారత సైనిక రంగానికి భారీ ఊతం ఇవ్వనున్న అత్యాధునిక క్షిపణులు

సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా భారత్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. - మిగతా 2 లో

# 'లేక్ ఒంటారియో' పేరు మార్పు

# 'లేక్ అమెరికా'గా ప్రకటించిన ట్రంప్

- సరస్సు పరిరక్షణలో అమెరికాదే కీలక పాత్ర అని వెల్లడి
- 30 రోజుల్లోగా పేరు మార్పు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం
- ఈ మార్పు కేవలం అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికే వర్తింపు
- గతంలో గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును కూడా మార్చిన వైనం



2లో

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా, కెనడా సరిహద్దుల్లో ఉన్న గ్రేట్ లేక్స్‌లో ఒకటైన 'లేక్ ఒంటారియో' పేరును 'లేక్ అమెరికా'గా మారుస్తూ కార్యనిర్వాహక

### శ్రీవారి దర్శనానికి భారీ నిరీక్షణ నిండిపోయిన క్యూ కాంప్లెక్స్‌లు



- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
- సర్వదర్శనానికి సుమారు 20 గంటల సమయం
- నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు, బయట బారులు
- గురువారం రూ.4.45 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం

తిరుమల శ్రీవారి దర్శనార్థం భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తడంతో తిరుమల కొండపై రద్దీ విపరీతంగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, భక్తులు వెలుపల ఉన్న క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 20 గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం టీటీడీ సిబ్బంది నిరంతరాయంగా పాలు, తాగునీరు, అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. ఇక నిన్న (గురువారం) మొత్తం 66,437 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారిలో 26,771 మంది తలనీలాలు సమర్పించారు.

## డబ్బుతో గెలవాలని చూసేవారికి

# ఓటమి తప్పదు: సీఎం చంద్రబాబు

- టీడీపీ శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని కార్యకర్తలే తిప్పికొట్టాలని పిలుపు
- రాష్ట్రంలో గత ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్న సీఎం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం
- పదవులు తీసుకుని పనిచేయని వారిని తప్పిస్తామని హెచ్చరిక



2లో

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో సమావేశమై వారికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

### పచ్చదనం సంకల్పాన్ని నాగబాబు సమర్థంగా నెరవేర్చాలి



- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగబాబు
- రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్న పవన్
- ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు సమర్థవంతంగా ముందుకు తీసుకెళతారని వ్యాఖ్య

ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కేబినెట్ - మిగతా 2 లో

## పదోసారి సవాల్ చేస్తున్నా



- డేట్-టైమ్-ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్.. చర్చకు నేను రెడీ: నారా లోకేశ్
- ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో లోకేశ్
- ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్ అని విమర్శ
- సార్వత్రిక ఎన్నికల కన్నా 2 శాతం ఎక్కువ ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమా
- జగన్ తప్పుడు పనుల వల్లే వైసీపీ నేతలు జైళ్లకు వెళుతున్నారని ఆరోపణ

"జగన్.. నీకు పదోసారి సవాల్ విసురుతున్నా. డేట్, - మిగతా 2 లో

# పచ్చదనం సంకల్పాన్ని నాగబాబు సమర్ధంగా నెరవేర్చాలి

మొదటిపేజీ తరువాయి – హోదాతో బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాగబాబుకు ఆయన సోదరుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనంతో కళకళలాడే ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసిందని, ప్రకృతిపై ఎంతో ప్రేమ ఉన్న నాగబాబు ఈ బృహత్తర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని ఏకంగా 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు ముందుకు తీసుకెళతారని పవన్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలిచే బాధ్యతలో ఆయన పూర్తి విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరోవైపు, నాగబాబుకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, అందుకు మద్దతు తెలిపిన కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తండ్రి పేరు సవరణకు.. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు 'సర్' నోటీసులు

మొదటిపేజీ తరువాయి – ప్రభాకర్‌కు ఎన్నికల అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) స్వయంగా మంత్రిని కలిసి ఈ నోటీసును అందజేశారు. ఓటర్ల జాబితాలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి సత్తయ్య గౌడ్ పేరు తప్పుగా నమోదైంది. ఈ విషయాన్ని గుర్తించిన బీఎల్ఓ, నిబంధనల ప్రకారం సవరణ నిమిత్తం మంత్రికి నోటీసు జారీ చేశారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా ఇది సాధారణంగా జరిగే ప్రక్రియే. ఈ నోటీసులపై మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించారు. తన తండ్రి పేరును సరిచేయడానికి అవసరమైన ధ్రువపత్రాలను ఆయన బీఎల్ఓకు సమర్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులను సరిదిద్దేందుకే 'సర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలను సరిచూస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రికి కూడా నోటీసు అందినట్లు స్పష్టమవుతోంది.

# వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది

మొదటిపేజీ తరువాయి – అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రామా నడిపిందని కవిత ఆరోపించారు. దాదాపు 120 మంది కార్మికులను మెడికల్ బోర్డు ముందుకు రప్పించి, అందులో కేవలం 12 మందిని మాత్రమే 'అన్‌ఫిట్' అని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దారుణమైన వైఖరికి, అన్యాయానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అనారోగ్యంతో సతమతమవుతున్న కార్మిక కుటుంబాలకు ఊరటనిచ్చే ఉద్దేశం గానీ, వారికి భరోసానిచ్చే చిత్తశుద్ధి గానీ ఈ ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని అన్నారు. మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ అర్హులైన కార్మికుడిని తక్షణమే అన్‌ఫిట్‌గా గుర్తించాలని, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని స్పష్టం చేశారు. కంటితుడుపు చర్యలతో కార్మికుల చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తే రాబోయే రోజుల్లో సింగరేణి బొగ్గు గని క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బాధితులైన ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర

మొదటిపేజీ తరువాయి – నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ నియామకాలు జిల్లా స్థాయిలో జరగనున్నాయి. మొత్తం ఖాళీలలో జోన్-1 పరిధిలో 1,853 టీచర్ పోస్టులు, 7,737 ఆయా పోస్టులు ఉన్నాయి. జోన్-2 పరిధిలో 1,247 టీచర్ పోస్టులు, 5,145 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ (ఇంటర్) ఉత్తీర్ణులై ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంటర్వ్యూ ద్వారా జరగనుంది. ఎంపికలో భాగంగా అభ్యర్థుల ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కులకు 70 శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఇంటర్వ్యూకు 10 శాతం మార్కులు కేటాయించారు. అలాగే, ప్రత్యేక కేటగిరీల కింద వితంతువులకు 5 శాతం, అనాథలకు 10 శాతం, దివ్యాంగులకు 5 శాతం చొప్పున వెయిటేజీ కల్పించనున్నారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసి, సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిర్ణయంతో వేలాది మంది నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# 'నిప్పుతో చెలగాటం ఆడొద్దు'.. బ్రిటన్‌కు రష్యా స్ట్రాంగ్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి – అందించనుంది. ఈ నిర్ణయం యుద్ధాన్ని మరింత తీవ్రం చేసే అవకాశం ఉందని రష్యా ఆందోళన వ్యక్తం చేసింది. రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా బ్రిటన్, ఫ్రాన్స్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాలు 'నిప్పుతో చెలగాటం ఆడుతున్నాయి' అని హెచ్చరించారు. బ్రిటన్ ఆయుధాలతో జరిగే దాడులకు ప్రతిస్పందన తప్పదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లోనే స్టార్మ్ షాడో క్షిపణులను తయారు చేసుకునే సాంకేతికతను బ్రిటన్ ఇవ్వనుందని లండన్ ప్రకటించింది. దీంతో పాశ్చాత్య దేశాల నుంచి క్షిపణుల సరఫరాపై ఉక్రెయిన్ ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. సుదూర ప్రాంతాల్లో దాడులు చేసే సామర్థ్యం పెరుగుతుంది. బ్రిటన్ ఆయుధాలతో జరిగే దాడులకు ప్రతిగా ఉక్రెయిన్‌లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న బ్రిటన్ సైనిక స్థావరాలపైనా దాడులు జరిగే అవకాశం ఉందని జఖరోవా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు బ్రిటన్-రష్యా మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.ఇదే సమయంలో రష్యా-నాటో మధ్య ఉద్రిక్తతలపైనా చర్చ జరుగుతోంది. రష్యా నాటో సభ్యదేశంపై పరిమిత దాడికి ప్రయత్నించే అవకాశం ఉందన్న అమెరికా నిఘా అంచనాలపై వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను రష్యా ఖండించింది. నాటోతో తలపడేందుకు తమ దేశం సిద్ధమవుతోందన్న ప్రచారంలో వాస్తవం లేదని క్రెమ్లిన్ స్పష్టం చేసింది.

# 'లేక్ ఒంటారియో' పేరు మార్పు.. 'లేక్ అమెరికా'గా ప్రకటించిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి – ఉత్తర్వులపై సంతకం చేశారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఈ సరస్సు అత్యంత కీలకమని, దాని ప్రాధాన్యతను గుర్తించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. 30 రోజుల్లోగా ఈ పేరు మార్పు ప్రక్రియను పూర్తి చేయాలని అమెరికా అంతర్గత వ్యవహారాల కార్యదర్శిని, భౌగోళిక నామకరణాల బోర్డును ఆదేశించారు. ఈ నిర్ణయానికి గల కారణాలను ట్రంప్ తన ఉత్తర్వుల్లో స్పష్టంగా వివరించారు. "గ్రేట్ లేక్స్ పరిరక్షణలో అమెరికానే గొప్ప సంరక్షకుడిగా ఉంది. అమెరికా అందిస్తున్న భద్రత, పెడుతున్న పెట్టుబడులు లేకపోతే ఈ మంచినీటి వ్యవస్థ నౌకాయానానికి, వినోదానికి ఈ స్థాయిలో అందుబాటులో ఉండేది కాదు" అని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో గ్రేట్ లేక్స్ పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ కోసం అమెరికా దాదాపు 4 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టిందని, కెనడా పెట్టుబడులు చాలా తక్కువని ఆయన అన్నారు. గ్రేట్ లేక్స్‌లో మంచును తొలగించే 11 నౌకల్లో 9 అమెరికా కోస్ట్ గార్డ్ నిర్వహిస్తున్నవేనని గుర్తుచేశారు. చారిత్రకంగా, వాణిజ్యపరంగా, రక్షణాపరంగా కూడా ఈ సరస్సు అమెరికాకు ఎంతో ముఖ్యమని ట్రంప్ తెలిపారు. న్యూయార్క్‌లోని ఓస్వెగో చారిత్రక కోటగా, సెయింట్ లారెన్స్ సీవే నుంచి అమెరికాలోకి వచ్చే మొదటి ఓడరేవుగా నిలిచిందని ప్రస్తావించారు. ఈ సరస్సు నీటిని తాగునీటి అవసరాలకు, విద్యుత్ ప్లాంట్లకు వినియోగిస్తున్నారని, లక్షలాది అమెరికన్ల ఉద్యోగాలకు ఈ ప్రాంతం ఆధారమని తెలిపారు. అయితే, ఈ పేరు మార్పు కేవలం అమెరికా ఫెడరల్ ప్రభుత్వ వినియోగానికి మాత్రమే వర్తిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వ పటాలు, పత్రాలు, ఒప్పందాలు, అధికారిక సమాచారంలో మాత్రమే 'లేక్ అమెరికా' అనే పేరును వాడతారు. కెనడా, అంటారియో ప్రావిన్స్, అంతర్జాతీయ సంస్థలు లేదా ప్రైవేట్ మ్యాప్ ప్రొవైడర్లు ఈ కొత్త పేరును ఉపయోగించాల్సిన అవసరం లేదు. ట్రంప్ ఒక భౌగోళిక ప్రాంతం పేరు మార్చడం ఇదే మొదటిసారి కాదు. 2025 జనవరిలో 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో' పేరును ఫెడరల్ అవసరాల కోసం 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మారుస్తూ ఆయన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

# డబ్బుతో గెలవాలని చూసేవారికి ఓటమి తప్పదు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి – అనంతరం యూనిట్ ఇంఛార్జ్‌లతో 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా పార్టీ ముందుకు సాగుతోందంటే కార్యకర్తల బలమే కారణమని చంద్రబాబు ప్రశంసించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయదుందుభి మోగించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు కూటమి నేతలు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, కూటమి అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారే ఎన్నికల్లో గెలుస్తారని, డబ్బుతో గెలవాలని చూసేవారికి ఓటమి తప్పదని హితవు పలికారు. పార్టీకి శిక్షణ ఇవ్వడం అనేది అత్యంత కీలకమైన కార్యక్రమమని ముఖ్యమంత్రి తెలిపారు. పార్టీ విలువలు, సిద్ధాంతాలను నూతన నాయకత్వానికి అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అనుభవం, పార్టీ భావజాలంపై పూర్తి అవగాహన ఉన్నవారితోనే శిక్షణ ఇప్పిస్తున్నామని, దీనివల్ల సిద్ధాంతాలు క్షేత్రస్థాయిలోకి వెళుతున్నాయని వివరించారు. నేతలు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు సమకాలీన అంశాలపై అధ్యయనం చేస్తూ, ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు. సొంతంగా పత్రిక, ఛానల్ పెట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్న 'గొడ్డలి పార్టీ' విధానాలను కార్యకర్తలే తిప్పికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మీడియాను అడ్డం పెట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారాలను వాస్తవాలతో ప్రజలకు వివరించాలని కోరారు. గొడ్డలి పార్టీగా తాను అభివర్ణించిన పార్టీ అధ్యక్షుడి వల్లే రాష్ట్రంలో అధికారులు, పారిశ్రామికవేత్తలు జైళ్లకు వెళ్లారని, దేశ రాజకీయ చరిత్రలోనే ఒక నాయకుడి వల్ల ఇలా జరగడం ఇదే ప్రథమమని తీవ్రంగా విమర్శించారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని పారిశ్రామికవేత్తలను బెదిరించి, సొంత కంపెనీలలో పెట్టుబడులు పెట్టించారని ఆరోపించారు. నేరాలు చేయించి, వాటిని అలవాటుగా మార్చి, ఆ నేరాలే మెడకు చుట్టుకుంటాయనే సమయంలో వారిని అంతం చేయడమే ఆ పార్టీ విధానమని, ఇలాంటి వారి వ్యక్తిత్వాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని సూచించారు. గత ప్రభుత్వం మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలతో ప్రజలను మోసం చేసిందని, 2019-24 మధ్య కాలంలో ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపిందని గుర్తు చేశారు. కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ టీడీపీ అని, పదవులు తీసుకుని పనిచేయని వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పదోసారి సవాల్ చేస్తున్నా

మొదటిపేజీ తరువాయి – టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్. పులివెందులకు రమ్మన్నా వస్తా, తాడేపల్లిలోని నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని నువ్వు నాకు నీతులు చెబుతావా?" అంటూ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. జగన్ లాంటి చేతకాని నాయకుడిని తాను ఎన్నడూ చూడలేదని, ఆయనకు నిజం చెబితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం ఉందని ఎద్దేవా చేశారు.

### డీఎస్సీ, వెలిగొండపై ఘాటు విమర్శలు

గత ప్రభుత్వంలో డీఎస్సీపై 150 కేసులు వేయించినా, తాము విజయవంతంగా పూర్తిచేసి ఉద్యోగాలు ఇచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. "అది మా చిత్తశుద్ధి. మీరు నిర్వహించిన గ్రూప్-1 అవకతవకలపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానమే చెప్పింది. ఈ ఏడాది మాత్రమే కాదు, రాబోయే మూడేళ్లు కూడా డీఎస్సీ నిర్వహిస్తాం. జగన్ వాళ్ల తాత వచ్చినా మమ్మల్ని అడ్డుకోలేరు" అని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది చంద్రబాబేనని, త్వరలో పూర్తి చేసి ప్రారంభించేది కూడా చంద్రబాబేనని అన్నారు. పనులు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని, ఇప్పుడు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పనులు పూర్తి చేస్తుంటే క్రెడిట్ చోరీ అంటున్నారని మండిపడ్డారు.

### స్థానిక ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యం

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "అందరం కలిసికట్టుగా పనిచేస్తే సార్వత్రిక ఎన్నికల కంటే 2 శాతం అదనపు ఓట్లతో ఘన విజయం సాధిస్తాం. కార్యకర్తలు నా చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరగండి. పదవులు ఇచ్చే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు.

మై టీడీపీ యాప్ ద్వారా 4 లక్షల మంది నాయకులను పర్యవేక్షిస్తున్నామని, పార్టీ కార్యక్రమాలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఒంగోలు పోతురాజు కాల్వ, నల్లకాలువల అభివృద్ధికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలకు దూరం అవుతామని హితవు పలికారు.

### మరో మూడుసార్లు గెలవాలి

రాష్ట్రాన్ని పూర్తిగా గాడిలో పెట్టాలంటే కనీసం మరో మూడుసార్లు వరుసగా టీడీపీ కూటమి గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. "గత ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో కలిసి 94 శాతం సీట్లు గెలిచాం. మన ఐక్యత ఇలాగే కొనసాగాలి. సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకుంటే రాష్ట్రమే నష్టపోతుంది" అని అన్నారు. తనపై గత ప్రభుత్వం 23 తప్పుడు కేసులు పెట్టిందని, వాటిలో అటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ కేసులు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. తాను జగన్‌లా కంచుకోటలో పోటీ చేయలేదని, 40 ఏళ్లలో గెలవని మంగళగిరిలో 91 వేల మెజారిటీతో గెలవడం తన సత్తా అని అన్నారు.

### జగన్ తప్పులకు వైసీపీ నేతల బలి

జగన్ చేసిన తప్పుడు పనుల వల్లే కొందరు వైసీపీ నాయకులు ఈరోజు జైళ్లకు వెళుతున్నారని, ఇప్పుడు వారంతా కులం కార్డు వాడుతున్నారని లోకేశ్ ఆరోపించారు. బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 17 వేల మందికి పదవులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అమర్‌నాథ్ గౌడ్, నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య హత్యలను ప్రస్తావిస్తూ వైసీపీ పాలనలో అరాచకాలు పెరిగాయన్నారు. మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావుల ఉదంతాలను ఉటంకిస్తూ.. వారు చేసిన తప్పుల వల్లే చట్టపరమైన చిక్కుల్లో పడ్డారని, దీనికి ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రం ప్రస్తుతం కఠిన పరిస్థితుల్లో ఉందని, రూపాయి ఆదాయంలో 94 పైసలు జీతాలకే పోతోందని, అయినా చంద్రబాబు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని లోకేశ్ తెలిపారు.

# నేపాల్‌లో జల ప్రళయం.. 547కి చేరిన మృతుల సంఖ్య



మొదటిపేజీ తరువాయి – వందలాది మంది ఇప్పటికీ గల్లంతయ్యారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. భోటేకోషి నదిలో నీటిమట్టం ప్రమాదకర స్థాయిలో పెరుగుతుండటంతో మళ్లీ వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ఈ కారణంగా సహాయక బృందాలు అత్యంత జాగ్రత్తగా ముందుకు సాగుతున్నాయి. రసువా జిల్లాలో వరదల నుంచి ప్రాణాలతో బయటపడిన కస్టమ్స్ ఏజెంట్ రాజు బుధతోకి మాట్లాడుతూ, "భూమి ఒక్కసారిగా కంపించినట్లు అనిపించింది. కళ్ళు తెరిచేలోపే వరద నీరు ఉవ్వెత్తున ఎగిసిపడి ఇళ్లను తుడిచిపెట్టేసింది. ఈ ప్రమాదం నుంచి బయటపడటం నాకు పునర్జన్మ లాంటిది" అని ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఈ విపత్తు ప్రభావం చైనా వైపున ఉన్న టిబెట్‌పైనా తీవ్రంగా పడింది. నేపాల్ సరిహద్దులోని పోర్టు వద్ద సంభవించిన వరదల్లో ఐదుగురు మరణించగా, 260 మంది విదేశీయులతో సహా 558 మంది గల్లంతయ్యారని చైనా అధికారులు ప్రకటించారు. ఈ ఘటనపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కమ్యూనిస్ట్ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించి సహాయక చర్యలపై సమీక్షించారు. నేపాల్‌లోని ఎత్తైన హిమానీనదం (గ్లేసియర్) ఒకటి కూలిపోవడం వల్లే ఈ విపత్తు సంభవించి ఉండవచ్చని చైనా ప్రాథమికంగా అంచనా వేస్తోంది. ఖాట్మండులోని శాస్త్రవేత్తలు కూడా ఇదే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. హిమానీనదం కూలిపోవడం, మంచు-రాళ్ల చరియలు విరిగిపడటంతో లెండే నదికి తాత్కాలికంగా ఆనకట్టలా అడ్డుపడిందని, అది ఒక్కసారిగా తెగిపోవడంతో, అక్కడ్నించి భోటేకోషి నదిలోకి ఈ స్థాయిలో వరద ప్రవాహం దూసుకొచ్చిందని భావిస్తున్నారు. ఈ పెను విషాదంపై అంతర్జాతీయ సమాజం స్పందిస్తోంది. నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, ఆయన కేబినెట్ మంత్రులు తమ ఒక నెల జీతాన్ని విపత్తు సహాయ నిధికి విరాళంగా ప్రకటించారు. ఖాట్మండులోని మహాకాళ్ శని భగవాన్ ఆలయంలో బాధితుల ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వరదల్లో చిక్కుకున్న భారత పర్యాటకులను భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ కలిసి ధైర్యం చెప్పారు. యునైటెడ్ కింగ్‌డమ్ 5 మిలియన్ పౌండ్ల ఆర్థిక సహాయంతో పాటు, అత్యవసర సహాయక బృందాలను పంపడానికి ముందుకొచ్చింది. గల్లంతైన వారిలో సుమారు 33 మంది బ్రిటిష్ పౌరులు ఉన్నట్లు సమాచారం. సరిహద్దుల్లో అంతర్జాతీయ సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# నేపాల్ వరదలు.. ఏపీ, తెలంగాణకు చెందిన 29 మంది గల్లంతు

మొదటిపేజీ తరువాయి – నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల యాత్రికులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మంది గల్లంతుయాత్రికుల భద్రతపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమీక్షలుబాధితుల సహాయం కోసం ఢిల్లీలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుకేంద్ర ప్రభుత్వం, రాయబార కార్యాలయాలతో సమన్వయంనేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల యాత్రికులను తీవ్ర కష్టాల్లోకి నెట్టాయి. ఈ విపత్తు కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మందితో సహా మొత్తం 29 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు గురువారం తెలిపారు. వీరిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు యాత్రికుల ఆచూకీ తెలియరాలేదని, మరో 34 మంది సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. కర్నూలు-ఆదోనికి చెందిన నలుగురు టిబెట్‌లో క్షేమంగా ఉండగా, తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు ఖాట్మండులో సురక్షితంగా ఉన్నట్లు రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) ద్వారా సంప్రదించి నిర్ధారించుకున్నారు. గల్లంతైన ఏడుగురిలో చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరుకు చెందిన వారున్నారు. వీరిలో ముగ్గురు ఈశా ఫౌండేషన్ నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారని, వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని తెలిపారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బాధితుల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, ఖాట్మండు, చైనాలలోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. రోడ్డు, వాయు మార్గాల పునరుద్ధరణతో పాటు, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యాత్రికులను తరలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యల కోసం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణకు చెందిన 22 మంది యాత్రికుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. మొదట 23 మంది గల్లంతైనట్లు భావించినా, రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక యాత్రికుడు తన కుటుంబంతో మాట్లాడటంతో అతను సురక్షితంగా ఉన్నట్లు తేలింది. గల్లంతైన వారిలో ఆరుగురు తెలంగాణకు చెందినవారు కాగా, 17 మంది తెలంగాణ మూలాలున్న ఎన్నారైలు. వీరిలో చాలామంది నేపాల్-టిబెట్ సరిహద్దులోని రసువా, రసువాగఢి, గైరాంగ్ వంటి ప్రాంతాల్లో ఉన్నట్లు చివరిసారిగా తెలిసిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలోని తెలంగాణ భవన్, హైదరాబాద్‌లోని సచివాలయంలో హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 80-100 కాల్స్ వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయాలతో సమన్వయం చేసుకుంటూ గల్లంతైన వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితుల కుటుంబాలు, ట్రావెల్ ఆపరేటర్ల నుంచి వచ్చిన సమాచారాన్ని ధ్రువీకరించుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.



# టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది

మొదటిపేజీ తరువాయి – వల్లే అమెరికా అత్యంత ధనిక దేశంగా మారిందని, విదేశీ కంపెనీలు తమ తయారీ యూనిట్లను అమెరికాకు తరలించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ర్యాలీలో ట్రంప్ ప్రసంగించారు. "నాకు అత్యంత ఇష్టమైన పదం టారిఫ్. ఆ పదాన్ని నేను ప్రేమిస్తున్నాను. అది మనల్ని విపరీతంగా ధనవంతుల్ని చేసింది" అని వ్యాఖ్యానించారు. సుంకాల విధానం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, అమెరికన్లకు ఉద్యోగాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలిపారు. విదేశీ కార్ల తయారీ కంపెనీలకు తాను ఒకటే చెబుతున్నానని ట్రంప్ అన్నారు. "అమెరికాకు కార్లను ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టాలి. అది సాధ్యం కాదంటే, ఇక్కడికే వచ్చి మీ కార్ల ఫ్యాక్టరీలను నిర్మించుకోవాలి. ఇప్పుడు సౌత్ కరోలినాలో అదే జరుగుతోంది" అని ఆయన వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల అమెరికాలోకి సుమారు 19.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ తెలిపారు. దేశవ్యాప్తంగా వందల, వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు



నిర్మిస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరిగాయని అన్నారు. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే తాను తెచ్చిన పన్ను, వాణిజ్య విధానాలు తలకిందులవుతాయని, ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల నియంత్రణ కొనసాగేందుకు తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

## జర్నలిస్టు నేత అనిల్ రెడ్డిని పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు

దివంగత సరళా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



**పోరు తెలంగాణ, భద్రాచలం, ఆగస్టు 29:** భార్య మృతి పట్ల తీవ్ర విషాదంలో ఉన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం టీవీ9 రిపోర్టర్ కర్ర అనిల్ రెడ్డిని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పరామర్శించారు. భద్రాచలంలోని అనిల్ రెడ్డి నివాసానికి శనివారం వెళ్లిన నాయకులు ఆయనను ఓదార్చి, దివంగత సరళ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సరళ రెడ్డి మృతి పట్ల మామిడి సోమయ్య తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, అనిల్ రెడ్డికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్ గౌడ్, ఎలుగోటి వెంకట్రావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షుడు కందబోయిన నాగకృష్ణ, జి. గోపాలకృష్ణ, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సుంక మహేష్, మణుగూరు నాయకులు పోదిల సుబ్బారావు, భద్రాచలం నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు సరళా రెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేసి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనిల్ రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో అండగా ఉంటామని తెలిపారు.

## చెత్త చెదారం రోడ్ల పైన వేసినచో జరిమానా సారపాక సర్పంచ్



**బూర్గంపాడు ఆగస్టు 29 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కురపాటి దాసు :**బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీలో రోడ్ల పైన విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేసి దుర్వాసన వచ్చే విధంగా చేసినచో సదరు వ్యక్తులపై ఇంటి యజమానులపై కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించబడునని సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ హెచ్చరించారు. శనివారం పలు ప్రాంతాలలో పర్యటించారు ఈ సందర్భంగా హెచ్చరిక బోర్డులు పెట్టిన చోట విచ్చలవిడిగా చెత్త వేయడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన రోడ్లను మనమే పరిశుభ్రంగా ఉంచుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఆరోగ్యాలు ఎలా కాపాడతామో చెప్పాలని డిమాండ్ చేశారు. అనారోగ్యాలు పాలవ్వకుండా ఉండాలి అంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అలా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతాము ఇది ప్రతి ఒక్కరు గమనించాలని విజ్ఞప్తి చేశారు గ్రామపంచాయతీ పాలకవర్గం సూచన మేరకు ప్రజలు ప్రతి ఒక్కరు ఇళ్లలో వాడే చెత్త చెదారం ఒక డబ్బాలో పెట్టి గ్రామపంచాయతీ వాహనం వచ్చినప్పుడు అందులో మాత్రమే వేయవలెనని విజ్ఞప్తి చేశారు అలా వేయకుండా తమ ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ వేసి ప్రజల ఆరోగ్యాలను అనారోగ్యాల పాలు చేయాలని చూస్తే సహించబోమని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా కోరారు. ఈ పర్యటనలో వారి వెంట దామెర ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాము, నాయకులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి ,మల్లీ కృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు

## చెన్నూర్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం లో ఘనంగా మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు





**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు:** చెన్నూర్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగ జరిపారు. క్రీడా జ్యోతి వెలిగించి ర్యాలీ నిర్వహించిన క్రీడాకారులు. హై స్కూల్ గ్రౌండ్ నుంచి విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని క్రీడాస్ఫూర్తిని తెలిపారు. అనంతరం కరాటే విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దిన కరాటే గురువు అట్టెం మధునయ్య కు ఘన సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజలు అందరు పాల్గోని విజయవంతం చేసారు.

## గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల విక్రయదారులపై ఉక్కుపాదం



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** చెన్నూరు పట్టణ సీఐ బన్సిలాల్ హెచ్చరిక చెన్నూరు పట్టణ పరిధిలో డ్రగ్స్, గంజాయి మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా చెన్నూరు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. చెన్నూరు పట్టణ సీఐ బన్సిలాల్ నేతృత్వంలో జిల్లా డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' సహాయంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా హోటళ్లు, కిరాణా షాపులు, మెడికల్ షాపులతో పాటు పలు పాఠశాలల ప్రాంగణాలను డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేశారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నాయా అనే కోణంలో నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ బన్సిలాల్ మాట్లాడుతూ యువత, విద్యార్థుల భవిష్యత్తును పాడుచేస్తున్న గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల విక్రయదారులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది. చెన్నూరు ఎస్ ఐ శ్యామ్ పటేల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి



**పోరు తెలంగాణ, మంచిర్యాల, ఆగస్టు 29 :** భీమారం మండలం కొత్తపల్లి గ్రామంలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని సర్పంచ్ దుర్గం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమౌళి మాట్లాడుతూ నీటి వనరులను వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించాడు, గ్రామ నీటి వ్యవస్థను ప్రతి ఒక్కరూ తమదిగా భావించి జాగ్రత్తగా వాడుకోవాలని తెలిపాడు. నీటి వ్యవస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు నీటి వనరులను రాబోయే తరాలకు అందించే బాధ్యత గ్రామ ప్రజలందరికీ తెలిపారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి వసుంధర, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని తట్టుకోగలిగినప్పుడే లక్ష్యాలను సాధించగలరు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామారావు...



**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ,ఆగస్టు 29:** విద్యార్థులు మానసిక వత్తిడిని తట్టుకొగలిగినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతారని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు. శనివారం నయబజార్ జూనియర్ కళాశాలలో మానసిక ఒత్తిడి-ఆదిగమించడం ఏలా అనే అంశం పైనా అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో ముఖ్యఅతిధిగా పాల్గొని డాక్టర్ రామారావు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, దీనికి కుటుంబసమస్యలు సమాజంలో ఎదురయ్యే సమస్యలు కారణమని, ఫలితంగా విద్యార్థులు ఎంతో విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవకుండా, ప్రశాంతమైన మనసుతో లక్ష్యాలను చేరుకోవాలని అందుకు విద్యార్థులకు నిరంతరంగా అవగాహన శిబిరాలు నిర్వహించాలని పిలునిచ్చారు. సమావేశం ఏర్పాటుచేసిన కళాశాల సిబ్బందిని అభినందించారు. పలువురు వక్తలు మాట్లాడినారు. అలాగే ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కోరారు.అలాగే పిల్లలు సైతం తల్లిదండ్రులతో ప్రేమ పూర్వకంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, చదువుల ఒత్తిడి కారణంగా చాలామంది విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒత్తిడిని ఎలా జయించాలి, మానసిక ఉల్లాసానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. నిరంతరం యోగా, ధ్యానం చేయడం మరియు సానుకూల దృక్పథంతో ఉండటం ద్వారా ఒత్తిడిని సులభంగా అధిగమించవచ్చని నిరంతర సాధన ద్వారానే దీన్ని సాధించావచ్చని అయన పేర్కొన్నారు.కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమశీలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ, డాక్టర్ ఐ దేవిశ్రీ, మానసిక వైద్యనిపుణులు డాక్టర్ సోహెల్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ధనమ్మ, హెచ్ ఈ ఓ లు సత్యనారాయణ, బి వీరన్న, జడ్ ఎస్ జయపాల్, స్టూడెంట్ కోఆర్డినేటర్లు వై అనిత, కె జాన్ పాటిల్, ఏ ఎన్ ఎం శారద, అధ్యాపక సిబ్బందితోపాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడలు వంచైనా ఫీజు బకాయిలు సాధిస్తాం

విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్,

బీఆర్ఎస్ ప్రభుత్వాల చెలగాటం.

తక్షణమే రూ. 15 వేల కోట్లు విడుదల చేయాలి.

బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

ఖమ్మం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో బీజేపీ నిరసన దీక్ష.





**పోరు తెలంగాణ,ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ, ఆగస్ట్ 29:** విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద నిరసన దీక్ష చేపట్టింది. జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శాసనాల సాయిరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షలో బీజేపీ, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి' నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ చేపట్టిన ఆందోళనలో భాగంగానే ఖమ్మంలోనూ ఈ దీక్ష నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్ అత్యంత కీలకమైనదని, ఆ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. చదువు పూర్తయిన తర్వాత కూడా బకాయిల కారణంగా విద్యార్థులు వివిధ సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడకూడదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది ప్రభుత్వం విద్యార్థులకు చేస్తున్న దానం కాదు. ఉన్నత విద్యను కొనసాగించేందుకు అర్హులైన విద్యార్థులకు అందాల్సిన హక్కు. ఆ నిధులను వెంటనే విడుదల చేయాలి" అనే ప్రధాన డిమాండ్‌తోనే బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తోందని కోటేశ్వరరావు స్పష్టం చేసినట్లు కార్యక్రమంలో వెల్లడైంది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించి దాదాపు రూ.15 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర బీజేపీ ఇప్పటికే డిమాండ్ చేస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు నేతృత్వంలో ఆగస్టు 24, 25 తేదీల్లో నిర్వహించిన రెండు రోజుల నిరాహార దీక్షకు కొనసాగింపుగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య కేవలం కళాశాలలకే పరిమితమైన ఆర్థిక అంశం కాదని, దాని ప్రభావం నేరుగా విద్యార్థుల చదువుపై పడుతోందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఫీజులు అందకపోవడంతో కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు ధ్రువపత్రాలు అందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఉన్నత విద్యకు వెళ్లాలనుకునే వారికి, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వారికి కూడా సమస్యలు ఎదురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆరోపిస్తోంది. ఖమ్మం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద జరిగిన దీక్షలో బీజేపీ నాయకులు ఒకే వేదికపై కూర్చొని ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలంటూ నినదించారు. కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యానర్‌పై 'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి' అనే నినాదాన్ని ప్రధానంగా ప్రదర్శించారు. నాయకులు, కార్యకర్తలు చేతుల్లో ఇదే నినాదంతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ విద్యార్థుల సమస్యపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీ కాషాయ కండువాలు ధరించిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో దీక్షలో పాల్గొనడంతో ప్రాంగణం రాజకీయ నిరసన వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు అప్పులు చేసి, ఆస్తులు తాకట్టు పెట్టి, అనేక కష్టాలు పడుతున్నారని, అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందకపోతే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని ఆయన అన్నారు. విద్యా రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆచరణలో విద్యార్థుల బకాయిలను విడుదల చేయకపోవడం ఆ ప్రకటనలకు విరుద్ధంగా ఉందని బీజేపీ నాయకులు విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని రాజకీయ కోణంలో మాత్రమే చూడకుండా విద్యార్థుల సమస్యగా చూడాలని కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సమయంలో బకాయిలు పేరుకుపోవడం వారి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన సమయంలో వారినే ఇబ్బందులకు గురిచేసే పరిస్థితి తలెత్తడం సరికాదని పేర్కొన్నారు. ఇదే అంశంపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్ష సందర్భంగా విద్యార్థుల నుంచి సంతకాలు సేకరించే కార్యక్రమాన్ని కూడా బీజేపీ చేపట్టింది. ఫీజు బకాయిల కోసం విద్యార్థులు ఆందోళనలు చేస్తుంటే వారిపై పోలీసుల చర్యలు తీసుకోవడం సరికాదని ఆయన విమర్శించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర నాయకత్వం స్పష్టం చేసింది. ఖమ్మం జిల్లాలో జరిగిన దీక్షకు బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. సన్నే ఉదయ్ ప్రతాప్, పాలేరు అసెంబ్లీ ఇన్‌చార్జి నున్నా రవికుమార్, భూక్యా శ్యాంసుందర్ నాయక్, గుత్తా వెంకటేశ్వర్లు, మంద సరస్వతి, శ్రీరామనేని మణి, రవి రాథోడ్, రవి గౌడ్, మృత్యుంజయరావు, వాకా ధాని రామకృష్ణ, గుత్తా వంశీ, జ్వాలా నర్సింహారావు, ఖమ్మం టూ టౌన్ ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల సమస్యపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ కార్యకర్తలు నినాదాలు చేయడంతో దీక్షా ప్రాంగణం హోరెత్తింది. బీజేపీ చేపట్టిన ఈ ఆందోళనకు రాష్ట్రవ్యాప్త నేపథ్యం కూడా ఉంది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు నెలలో పార్టీ వరుస కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. జిల్లా కేంద్రాల్లో నిరసనలు, దీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల సమస్యను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ఆగస్టు 29న రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజు నిరాహార దీక్షలు చేపట్టాలని కూడా పార్టీ ప్రకటించిన నేపథ్యంలో ఖమ్మంలో ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద దీక్ష నిర్వహించారు. ఫీజు బకాయిల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఎప్పటిలోగా బకాయిలు విడుదల చేస్తారో, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతోందో వెల్లడించాలని కోరారు. కేవలం హామీలతో సమస్య పరిష్కారం కాదని, విద్యార్థుల ఖాతాలు, కళాశాలలకు చెల్లించాల్సిన బకాయిలు వాస్తవంగా విడుదలైనప్పుడే సమస్యకు పరిష్కారం లభించినట్లవుతుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ నిధులను విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఖమ్మం వేదికగా సాగిన ఈ దీక్షతో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశం మరోసారి రాజకీయ చర్చకు వచ్చింది. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని, లేకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలోని శ్రేణులు స్పష్టం చేశాయి. "ఫీజుల బకాయి--బీజేపీ లడాయి" నినాదంతో చేపట్టిన ఈ పోరాటాన్ని సమస్య పరిష్కారం అయ్యే వరకు కొనసాగిస్తామని పార్టీ శ్రేణులు ప్రకటించాయి. ఈ దీక్షలో నల్గొండ ప్రభారి సన్నె ఉదయ్ ప్రతాప్, పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నున్నా రవి, నాయకులు శ్యామ్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు రవి రాథోడ్, ఉపాధ్యక్షుడు నకిరేకంటి వీరభద్రం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మందా సరస్వతి, జిల్లా కార్యదర్శులు రామశెట్టి నాయేశ్వరరావు, మణి, శ్రీలక్ష్మి, ఆఫీస్ సెక్రటరీ రవిగౌడ్, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ PACS నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం








రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం:

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29.(పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్యాక్స్ చైర్మన్‌గా చంద్రయ్యగారి అనంతరెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ అభినందించారు.

**రైతులకు అండగా ప్యాక్స్‌లు పనిచేయాలి**

**ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా ప్యాక్స్‌లు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత**

కామారెడ్డి నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని షబ్బీర్ అలీ తెలిపారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. దోమకొండ ప్యాక్స్ నూతన చైర్మన్ అనంతరెడ్డిని అభినందించిన ఆయన.. రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ ప్యాక్స్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు.

**జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ..**

రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, కొంత ఆలస్యం జరిగినా ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ సామగ్రి సకాలంలో అందేలా ప్యాక్స్ చైర్మన్లు, పాలకవర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు చిన్నచిన్న అవసరాల కోసం అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే సహకార సంఘాల ద్వారా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మాజీ డీసీసీబీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య , ఆశ పోయిన శ్రీనివాస్ ,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, భీంరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, తిరుమల గౌడ్, ఇరేని సందీప్, అంతంపల్లి సుధాకర్ రెడ్డి , అబ్బర బోయిన స్వామి , రామస్వామి గౌడ్ , రెడ్డి నాయక్, భూమనీ బాలరాజ్, బల్యాల సుదర్శన్, లింగారెడ్డి, కవిత, నౌసి లాల్ నాయక్ , అంకం కృష్ణారావు, శ్రీకాంత్, రాకేష్ రెడ్డి, మండల రాజ సెల్ అధ్యక్షులు వినీత్, గ్రామ అధ్యక్షులు మధు, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, సిద్దారంలు, ఈశ్వర్ గౌడ్, లింగం, సాయిలు, శ్రీహరి, నరేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, సంజీవ్, రామస్వామి గౌడ్, సిద్ధారెడ్డి, బాపురెడ్డి, అంజం, జగ్గారెడ్డి, ముత్తాగౌడ్, నర్సింలు, బాలరాజ్, పాత్రికేయ మిత్రులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు వివిధ సొసైటీల చైర్మన్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హలో మాల చలో సెక్రటేరియట్ కు భారీగా తరలి రండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై కక్ష సాధింపు చర్యలు మానాలి...

జీవో నెంబర్ 99 మాలల భవిష్యత్తుని చిద్రం చేస్తుంది...

రోస్టర్ ని సవరించే వరకు పోరాటం ఆగదు....

జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు... పిల్లి సుధాకర్.





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ,ఆగస్టు 29(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** మాలల విద్య ఉద్యోగ అవకాశాలకు అడ్డంకి గా మారిన రోస్టర్ విధానాన్ని వెంటనే సవరించాలని, మాలల భవిష్యత్తుని అంధకారం చేస్తున్న 99 జీవో ని ఎత్తివేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాలల విద్య, ఉద్యోగ అవకాశాలలో జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని కోరుతూ రేపు ( సోమవారం ) జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగే చలో సెక్రెటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దానిలో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని లారీ అసోసియేషన్ హాలో మాల చలో సెక్రెటేరియట్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరణ చేసి తప్పిదం చేయడమే కాక, రోస్టర్ పాయింట్లను కేటాయించడం, మాలల భవిష్యత్తుకు అంధకారంగా మారిన 99 జీవోని విడుదల చేసి మాలలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపట్ల కక్ష సాధింపు చర్యలకు దిగారని విమర్శించారు. దశాబ్దాలకాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వెన్ను దన్నుగా నిలుస్తున్న మాలలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మాలలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, రోస్టర్ పాయింట్లను 20 పాయింట్లు రెండు పాయింట్లు కేటాయించాలని, మాలల భవిష్యత్తుని చిద్రం చేస్తున్న 99 జీవోని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాలల డిమాండ్ల సాధనకై రేపు ( సోమవారం ) జరిగే చలో సెక్రెటేరియట్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మాల విద్యార్థులు,ఉద్యోగులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, సింగరేణి రిటైర్డ్ మేనేజర్ శనగ వెంకటేశ్వర్లు, నాయకులు పెంకి శ్రీనివాస్, కాలే పుల్లయ్య, కూరపాటి దాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, జిల్లా నాయకులు గుర్రం వెంకటరత్నం, శనగ రామచందర్, వల్లంటి హరీష్, గొర్రె ముచ్చు సుధాకర్, గడదేసి ప్రభాకర్, శెట్టి కమలాకర్, కాలే కాంతయ్య, గొల్లమల్ల రత్నం, జిల్లా యూత్ అధ్యక్షులు వాసుమల్ల గౌతం, దారా సాత్విక్, గుండమల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వర్ పల్లి PACS నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహణ







రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ లిషబ్బీర్

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు భిక్కనూర్‌లో ఏర్పాటు చేస్తున్నాం : షబ్బీర్ అలీ ....

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:ఆగస్టు 29.(పోరు తెలంగాణ న్యూస్:)** : కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూర్ మండలం రామేశ్వరం పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన PACS చైర్మన్‌గా బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతన చైర్మన్, పాలకవర్గ సభ్యులను నాయకులు అభినందించారు.

**రైతుల ఆర్థిక అభివృద్ధికి PACSలు కీలకం: షబ్బీర్ అలీగారు..**

**ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి వెన్నెముకగా ఉన్న రైతులకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం. రైతులకు అవసరమైన పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలి అని సూచించారు. PACSలు కేవలం రుణాలు ఇచ్చే సంస్థలుగా కాకుండా రైతుల సమస్యలకు పరిష్కారం చూపే కేంద్రాలుగా మారాలని అన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు నేరుగా సేవలు అందించడంలో నూతన పాలకవర్గాలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించడం, గ్రామీణ మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని షబ్బీర్ అలీ తెలిపారు. నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు అయ్యాయని, దీనిని బిక్కనూర్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని, అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నూతనగ్రాజూ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి గారిని అభినందించిన షబ్బీర్ అలీ, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమాన సేవలు అందిస్తూ సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. కొంత ఆలస్యం కావచ్చు కానీ ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటుంది అని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను దాదాపు రూ.8 లక్షల కోట్ల అప్పుల భారంలోకి తీసుకెళ్లారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తోంది" అని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడంలో గ్రాజూ చైర్మన్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే సేవలు అందించేలా సహకార సంఘాలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఎడ్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, భీంరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఇరేని సందీప్ సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపల్లి కేజీబీవీ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి కేజీబీవీ బాలికల పాఠశాలను ఎంపీడీవో బి.రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ లను పరిశీలించారు.పౌష్టికాహారం పరిశుభ్రత పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణంపై కాంట్రాక్టర్ తో చర్చించారు.ఇంకుడు గుంతల నిర్మాణం పట్ల సందేశాలను తెలిపారు. పాఠశాల ప్రత్యేక అధికారి జీ.వినోద, అధ్యాపక బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# 7 రకాల సన్న రకం వరి విత్తనాలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి భాస్కర్






**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల ఆగస్టు 29 ప్రభుత్వం బోనస్ ప్రకటించిన 7 రకాల సన్న వరి విత్తనాలు తీసుకున్న రైతుల సంబంధిత విత్తనాలు కొనుగోలు చేసిన విత్తన దుకాణాల్లో వివరాలు నమోదు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. రైతు సోదరులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, విత్తన కొనుగోలు చేసిన రశీదు, తీసుకొని సంబంధిత విత్తన దుకాణం లో సంప్రదించాలి అని అన్నారు. కౌలు రైతులు కూడా తమ వివరాలు నమోదు చేసుకోవాలి, అలా చేస్తే కౌలు రైతులకు బోనస్ నేరుగా కౌలు రైతు అకౌంట్ లో జమ అవుతుంది. రైతులు విత్తన దుకాణాల్లో కాకుండా ప్లాంట్ , రైతు దగ్గర విత్తనం తీసుకొని విత్తుకున్న రైతులు గ్రామ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలి. చివరి గడువు తేదీ 10. సెప్టెంబర్.2026 లోపు రైతులందరూ ఆన్లైన్ వివరాలు నమోదు చేసుకోవాలి అన్నారు. నమోదు చేసుకొని రైతులకు బోనస్ వర్తించదు అని తెలిపారు.

# ఆమర్‌గొండలో రీ-సర్వే పనులు పరిశీలించిన కలెక్టర్ హరిత



**పోరు తెలంగాణ ఆగస్టు 29: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం అమర్‌గొండ గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ కే హరిత శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ భూముల గ్రౌండ్ ట్రూథింగ్ పనులు, గ్రామ పొలిమేర సరిహద్దులు, ఆవాస ప్రాంతాల సరిహద్దులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన భూములను తనిఖీ చేసి, సర్వే పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్వేలో వినియోగిస్తున్న జీఎన్ఎస్ఎస్ రోవర్ పరికరాలు, కంట్రోల్ పాయింట్ల పనితీరును పరిశీలించి, సాంకేతిక పరికరాల వినియోగం, ఖచ్చితత్వంపై సర్వే సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ మొత్తం విస్తీర్ణం, ప్రభుత్వ భూముల పరిమాణం, సర్వే నంబర్లు, రీ-సర్వేలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం స్థానిక రైతులు, గ్రామస్థులతో మాట్లాడి రీ-సర్వేపై వారి అభిప్రాయాలు, వినతులు, అభ్యంతరాలను స్వీకరించారు. రీ-సర్వేలో భూ సరిహద్దుల ఖచ్చిత నిర్ధారణ, రికార్డుల సమగ్ర పరిశీలన, రైతుల భాగస్వామ్యం కీలకమని కలెక్టర్ తెలిపారు. పొరపాట్లకు తావు లేకుండా, నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు వినయ్ కుమార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రామేశ్వర్, మండల సర్వేయర్ ధన్‌రాజ్, రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి దోమకొండ ఆగస్టు 29. (పోరు తెలంగాణన్యూస్: :** దోమకొండ సింగల్ విండో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని. ఎంపీ సురేష్ సెట్ కార్. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్. నూతన సింగల్ విండో అధ్యక్షుడు అనంతరెడ్డిని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నాగేంద్ర వర్మ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు గజమాల తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకుడు వినూ తూ. కిరణ్. ఉప సర్పంచ్ ప్రభాకర్. రవికుమార్. ప్రశాంత్ గౌడ్. సంజీవ్.. నర్సింలు. సుమన్. ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినీత్.. దోమకొండ సుమన్. కిరణ్ దాస్. బట్ట మనోహర్. శేఖర్. దశరథం. నరేష్. ప్రశాంత్. సంతోష్ రెడ్డి.తో పాటు పలువురు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఉచిత బియ్యం పంపిణీ గడువును మరో వారం రోజులు పొడిగించాలి

జిల్లా కలెక్టర్ కి బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర గౌడ్ విజ్ఞప్తి



**పోరు తెలంగాణ,మంచిర్యాల, ఆగస్టు 29 :** ఉచిత రేషన్ బియ్యం పంపిణీ గడువును మరో వారం రోజులు పొడిగించాలని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన ఉచిత బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఉచిత బియ్యం పంపిణీకి సంబంధించిన గడువు మరో రెండు రోజుల్లో ముగియనున్నప్పటికీ, మంచిర్యాల జిల్లాలో ఇంకా అనేక మంది లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు అని అన్నాడు. అదేవిధంగా జిల్లాలోని అనేక రేషన్ దుకాణాల వద్ద ఉచిత బియ్యం నిల్వలు ఇంకా పెద్ద మొత్తంలో ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ప్రజలకు అందాల్సిన బియ్యం రేషన్ దుకాణాల్లోనే మిగిలిపోకుండా, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఉచిత బియ్యం పంపిణీ గడువును మరో వారం రోజుల పాటు పొడిగించాలని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా తరఫున కోరుతున్నామని తెలిపారు.

# జైపూర్ మండలం కుందారం గ్రామం లో అడిషనల్ కలెక్టర్ పర్యటన







**పోరు తెలంగాణ, మంచిర్యాల ఆగస్టు 29 :** జైపూర్ మండలంలోని కుందారం గ్రామ పంచాయితీని అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్య (స్థానిక సంస్థలు) సందర్శించారు. ఈ సందర్భంగా జలసిరి పనుల్లో భాగంగా చేపడుతున్న ఫార్మ్ పాండ్ పనులను పరిశీలించి, పనుల నాణ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పనుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయితీకి సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించడంతో పాటు సర్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ మరియు నమోదు ప్రక్రియను పరిశీలించారు. సర్ ఓటర్ లిస్ట్ లో నమోదు కాని వారు సంబంధిత బి ఎల్ ఓ లను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పంచాయితీ సెక్రటరీకి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపతి బాపూరావు, సర్పంచ్ కుక్కల వినోద , ఏపీవో బాలయ్య ,పంచాయితీ సెక్రటరీ ఎం.విష్ణు వర్ధన్ , టి ఎ సంతోష్, ఎస్ఏ రజిని పాల్గొన్నారు.

# ముప్కాల్ మండల సమాఖ్యలో 9వ వార్షిక సర్వసభ్య సమావేశం ఏర్పాటు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండల సమాఖ్య కార్యాలయంలో 9వ వార్షిక సర్వసభ్య సమావేశం శనివారం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా ఎంపీడీవో బి.రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన పాలక వర్గాన్ని ఎన్నుకున్నారు.చదువు మధ్యలో ఆపేసిన ప్రతి మహిళ ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓపెన్ 10 వ ఓపెన్ ఇంటర్ ద్వారా తమ యొక్క చదువుకునే లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్కూల్ యూని ఫామ్స్,స్టిచ్చింగ్ నిర్ణీత గడువులోగా పూర్తి చేసి,స్కూల్ పిల్లలకు సకాలంలో అందించాలని తెలిపారు. కల్చరల్ కోఆర్డినేటర్ అష్ట గంగాధర్, సంబంధిత అధికారులు,సీసి లు విక్రమ్ రెడ్డి,నవీన్, శ్రీనిధి మేనేజర్ అనూష, అకౌంటెంట్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, ఆగస్టు 29, పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : అశ్వాపురం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ 37 సంవత్సరాల పాటు విద్యారంగానికి విశేష సేవలందించిన పూనెం వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన, వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై పూనెం వెంకటేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 37 ఏళ్ల సుదీర్ఘ కాలం ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ, వారి భవిష్యత్‌కు బాటలు వేసిన పూనెం వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యాబోధనతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ఫ్లడ్ డ్యూటీ, జనాభా లెక్కలు, మండల రిసోర్స్ పర్సన్ వంటి అదనపు బాధ్యతలను సైతం సమర్థవంతంగా నిర్వహించారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొనియాడారు. ఈ సందర్భంగా పూనెం వెంకటేశ్వరరావుకి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఓదెల క్రీడాకారునికి ఘన సన్మానం




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : ఓదెల ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం సందర్బంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఐ డి ఓ సి హాల్ లో మై భరత్ నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలో పెద్దపల్లి జిల్లా నుండి ఉత్తమ ప్రతిభ చూపిన 15 మంది క్రీడా కారులకు సన్మానం చేసారు, ఇందులో ఓదెల మండలం దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి కి చెందిన ముద్దమళ్ళ అజయ్ కుమార్ అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ , బాక్సింగ్ లో రాష్ట్ర స్థాయి బ్రాంజ్ మెడల్ సాధించినందుకు గాను మై భరత్ నెహ్రూ యువ కేంద్రం వారు శాలువ తో సన్మానిస్తూ మూమెంటో ను బహుకరించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మై భారత్ యూత్ ఆఫీసర్ పెద్దపల్లి జిల్లా నోడల్ ఆఫీసర్ తులా శోభా రాణి పాల్గొన్నారు.

## దోమకొండ PACS సొసైటీ డైరెక్టర్లుగా ఎన్నుకోబడ్డ చింతకుంట రాకేష్ రెడ్డి చింతల నీరజ శేష రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి దోమకొండ ఆగస్టు 29. (పోరు తెలంగాణ న్యూస్) :** కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రాాజూ సొసైటీ పాలకవర్గంలో చింతకుంట రాకేష్ రెడ్డి, చింతల నీరజ శేషారెడ్డి డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, కొంత ఆలస్యం జరిగినా ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ సామగ్రి సకాలంలో రైతులు చిన్నచిన్న అవసరాల కోసం అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే సహకార సంఘాల ద్వారా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డైరెక్టర్ లు గా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలికి, చైర్మన్ అనంత్ రెడ్డికి,కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు

ఎన్పీడీసీఎల్ చర్యలు.....




**పోరు తెలంగాణ ఆగస్టు 29: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలోని 879 అంగన్వాడి కేంద్రాలకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించింది. చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే వివరించారు. విద్యుత్ సౌకర్యంతో అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, ఆటలు, అభ్యసన కార్యక్రమాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు వినియోగంలోకి రావడంతో చిన్నారులు వేడి, ఉక్కపోత ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకోగలుగుతున్నారని తెలియజేశారు. అంగన్వాడి కార్యకర్తలు పోషకాహారం తయారీ, తాగునీటి సదుపాయం, పరిశుభ్రత, ఆరోగ్య సంబంధిత విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని వివరించారు. చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ సర్కిల్ పరిధిలోని ప్రతి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఈ ఉత్తమ్ జాడే తెలిపారు.

## గౌర ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు అందుకున్న కొమ్ము అశోక్ యాదవ్



**పోరు తెలంగాణ మంచిర్యాల ఆగస్టు 29** : తమిళనాడు హుస్సూర్ పట్టణంలో అమెరికన్ విస్డం పీస్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ ఎల్జిబిత్ థామస్ ప్రొప్రైటర్ జాన్ విల్సన్ ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ లో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అమెరికన్ పీస్ యూనివర్సిటీ నీ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్ అవార్డు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో గాలి మధు యాదవ్ అరుణ్ కుమార్ శ్రీరామ్ కరుణాకర్ స్వామి మరియు నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడం హర్షణీయం

గుండేటి ఐలయ్య యాదవ్




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల, ఆగస్టు 29: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఉద్యమకారులందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, ఎంపీ వంశీకృష్ణ తదితరులు చేస్తున్న కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 250 గజాల స్థలం, ఆసరా పెన్షన్, ఆరోగ్య కార్డులు, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, గౌరవ గుర్తింపు వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం ఉద్యమకారులకు భరోసా కలిగిస్తోందన్నారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేయాలని ఉద్యమకారుల తరుపున గుండేటి ఐలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

## చిన్న రాస్ పెల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం హాజరే లక్ష్యం....

కలెక్టర్ హరిత ఆదేశం....



**పోరు తెలంగాణ ఆగస్టు 29: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, దహేగాం మండలం చిన్న రాష్పల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ కె హరిత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, రక్షిత మంచినీటి వసతి, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, విద్యార్థుల దినసరి హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ వంద శాతం క్రమం తప్పకుండా బడికి వచ్చేలా ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన మౌలిక వసతులను వేగంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నడుమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపే బదులు, నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ బడులకే పంపేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్య అందుబాటులో ఉందనే విషయాన్ని గ్రామీణ ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సవాళ్లను స్వీకరించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**పోరు తెలంగాణ మంచిర్యాల,ఆగస్టు 29, 2026:** విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా స్వీకరించి, సరైన మార్గంలో పయనిస్తూ తమ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడి పేటలో గల కేంద్రీయ విద్యాలయంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంతో పోల్చితే కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం సంతోషంగా ఉందని, ప్రస్తుతం 600 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చదువుకోవడం, పరస్పరం నేర్చుకోవడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాల జీవితం భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసే వేదిక అని తెలిపారు. జీవితంలో లక్ష్యాలను సాధించడం కొరకు సరైన మార్గంలో పయనించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యతో పాటు సంగీతం, నృత్యం, క్రీడలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ రంగాలలో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలలో చిన్న వయసు నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అభినందనీయమని, జీవితంలోని ప్రతి రంగంలోనూ నాయకత్వ లక్షణాలు అవసరమని తెలిపారు. 5--6 సంవత్సరాల వయసు నుండి పిల్లలలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావనలను పెంపొందించాలని తెలిపారు. కేంద్ర విద్యాలయాల విధానం దేశవ్యాప్తంగా విద్యార్థులకు బహుభాషా, బహుసాంస్కృతిక, బహుప్రాంతీయ వాతావరణాన్ని కల్పిస్తుందని, కుల, మత, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయక వాతావరణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకూడదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబంతో పాటు గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను మంచి విద్యాసంస్థలలో చదివిస్తున్నారని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య





**పోరు తెలంగాణ మంచిర్యాల,ఆగస్టు 29, 2026:** ప్రభుత్వం చేపట్టిన జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం కుందారం గ్రామ పంచాయతీలో జలసిరి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పంట కుంట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ నీటిమట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంట కుంట పనులలో పాటించాల్సిన జాగ్రత్తలు, పనుల పురోగతి అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులతో పాటు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన వ్యక్తులు సంబంధిత స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎ.పి.ఓ., పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ., క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌లో కొత్త కమిటీ నియామకం





**పోరు తెలంగాణ ఆగస్టు 29: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్/కెరమెరి విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు నూతన కమిటీని ప్రకటించింది. కెరమెరి మండలం బోరిలాల్‌గూడకు చెందిన రాథోడ్ రమేష్‌ను జిల్లా కన్వీనర్‌గా, కెరమెరి మండల కేంద్రానికి చెందిన పాత్లె రాజును కో-కన్వీనర్‌గా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ బద్దం పురుషోత్తం రెడ్డి ఆదేశాల మేరకు నియమిస్తూ ట్రస్ట్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పీ మురళి మనోహర్ ప్రకటన విడుదల చేశారు.విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన చారిటబుల్ ట్రస్ట్ అని, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా యువతకు సాధికారత కల్పించడమే సంస్థ లక్ష్యమని జిల్లా కన్వీనర్ రాథోడ్ రమేష్, కో-కన్వీనర్ రాజు తెలిపారు. జిల్లాలో సంస్థ బలోపేతంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ వికాసంపై కార్యక్రమాలు నిర్వహిస్తామని, హైదరాబాద్‌లో త్వరలో జరగనున్న జాతీయ స్థాయి సమావేశాల్లో పాల్గొని భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని వివరించారు. బాధ్యతలు అప్పగించిన ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ విశ్వనాథ్, సి.గణేష్ (రిటైర్డ్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ఉస్మానియా యూనివర్సిటీ), విద్యా భారతి జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పీ మురళి మనోహర్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## దోమకొండ-బి టి ఎస్ వద్ద అండర్ పాస్ వంతెన మంజూరుకు ఎంపీ, ప్రభుత్వ సలహాదారుల హామీ

స్థలాన్ని పరిశీలించిన ఎంపీ, ప్రభుత్వ సలహాదారులు, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి :దోమకొండ.ఆగస్టు 29.(పోరు తెలంగాణ న్యూస్:) :** దోమకొండ-చౌరస్తా వద్ద అండర్ పాస్ వంతెన, రహదారి విస్తరణ పనుల మంజూరీకి జహీరా బాద్ ఎంపీ సురేష్ షెట్కార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. దోమకొండ తో పాటు అంతర్ జిల్లాల ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిన వంతెనను ఎన్ హెచ్ ఏ ఐ పిడి నాగేశ్వరరావుతో పాటు ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పరిశీలించారు. ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిన వంతెన సమస్య విషయమై మాజీ జెడ్పీటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్, దోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్య వివరించారు. దోమకొండ- బి టి ఎస్ చౌరస్తా వద్ద ప్రయాణికులకు, భారీ వాహనాలకు అనుకూలంగా వంతెన లేకపోవడంతో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. ప్రయాణికులు రోడ్డు దాటటానికి కిలోమీటర్ దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. బస్సులు ఇతర భారీ వాహనాలు మూడు కిలోమీటర్ల దూరం వరకు వెళ్లి యూటర్న్ చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. దోమకొండ చౌరస్తా మీదుగా కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, మెదక్, నల్గొండ జిల్లాల వారు ప్రయాణం చేస్తుంటారని తెలిపారు. దూర భారం, వ్యయ ప్రయాసలు పడుతూ తమ ప్రాంతం తో పాటు అంతర్ జిల్లా ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కొత్తగా నిర్మాణం చేపట్టాల్సిన అండర్ పాస్ వంతెన, రహదారి విస్తరణ విషయంలో అనుకూలమైన స్థలాన్ని చూపించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అండర్ పాస్ వంతెన, రహదారి విస్తరణ పనులు చేపట్టాలని వారు కోరారు. అండర్ పాస్ వంతెన నిర్మాణంతో పాటు ప్రయాణికులకు అనుకూలంగా ఇరువైపులా బస్సు షెల్టర్, సీసీ కెమెరాలు, రహదారి వెంట ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను విన్నవించగా, వంతెన నిర్మాణం కోసము తొందరలో సర్వే చేసి ప్రతిపాదనలు తయారు చేయించాలని ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎన్ హెచ్ ఏ ఐ పీడీ ని ఆదేశించారు. తొందర్లోనే అండర్ పాస్ వంతెన, రహదారి విస్తరణ పనులకు మంజూరు ఇప్పిస్తామని ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హామీ ఇచ్చారు. గత రెండు సంవత్సరాలుగా అండర్పాస్ వంతెన విషయంలో పలుసార్లు ఎంపీకి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులకు, జిల్లా కలెక్టర్కు విన్నపాలు చేసుకోగా, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసినందుకు మాజీ జడ్పీటిసి తీగల తిరుమల్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కటికం శ్రీనివాస్, నాయకులు సీతారాం మధు, నేతుల సుధాకర్, మల్లేశం, మహమూద్, నాగరాజులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా

**4.5 క్వింటాళ్ల స్వాధీనం....**

**పిడిఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తే**

**చట్టపరమైన చర్యలు తప్పవు....**



**పోరు తెలంగాణ ఆగస్టు 29: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణ పరిధిలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించి మహారాష్ట్రలో విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురిని కాగజ్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. లారీ చౌక్ వద్ద తనిఖీల్లో మొత్తం 4.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు ఒక ఆటో, రెండు స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో స్టేషన్ రోడ్డు త్రైబా నగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ఎండీ జులాయిద్ (20) వద్ద 2.5 క్వింటాళ్లు, గాంధీ చౌక్‌కు చెందిన కిరాణా వ్యాపారి పప్పుల కిరణ్ కుమార్ (39) వద్ద ఒక క్వింటాల్, సుభాష్‌నగర్ కాలనీకి చెందిన కిరాణా షాప్ వర్కర్ ఎస్కే జమీర్ (28) వద్ద ఒక క్వింటాల్ బియ్యం లభించాయి. ఈ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలించి విక్రయించేందుకు తీసుకెళు_న్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ముగ్గురిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగుతోంది. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు, నిల్వ, రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం ఉన్నవారు పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# ప్రజల అవసరమే నా ప్రాధాన్యత ఇచ్చిన మాటే నా బాధ్యత

**బత్తుల మధుచంద్, కార్పొరేటర్, 38వ డివిజన్**

**ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కార్పొరేటర్**

**బత్తుల మధుచంద్**

**పాల్వంచ టీచర్స్ కాలనీలో మహిళల కోసం**

**నూతన పవర్ బోర్ ఏర్పాటు**





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ,ఆగస్టు 29(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ 38వ డివిజన్ టీచర్స్ కాలనీలో తాగునీటి కోసం ఎన్నో సంవత్సరాలుగా చేతిపంపులపై ఆధారపడుతూ ఇబ్బందులు పడుతున్న మహిళల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా కార్పొరేటర్ బత్తుల మధుచంద్ చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా మహిళల కోసం ప్రత్యేకంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పవర్ బోర్‌ను మంజూరు చేయించి, కార్పొరేటర్ బత్తుల మధుచంద్ కొబ్బరికాయ కొట్టి బోర్ పనులను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు కార్పొరేటర్ బత్తుల మధుచంద్‌ను ఘనంగా సన్మానించి, రక్షాబంధన్ సందర్భంగా రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కరిస్తున్నందుకు మహిళలు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**పోరు తెలంగాణ, మంచిర్యాల,ఆగస్టు 29, 2026 :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 70 వేల 967 నోటీసుల జనరేట్ చేయబడి 32 వేల 183 నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. 394 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ మండల గ్రామాల

## నూతన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల ఎన్నిక



Cell : 94400 90089

DISTRICT CONGRESS COMMITTEE - NIZAMABAD

Congress Bhavan, Near Railway Station, Nizamabad - 503001.

జిల్లా కాంగ్రెస్ కమిటీ - నిజామాబాద్

K. NAGESH REDDI
DCC President

24th August 2026

In Consulation with Sri Satla Praveen, President Balkonda Mandal Congress Committee the proposals for the appointment of Village Congress Committee Presidents of Balkonda Mandal has been approved with immediate Effect.

| S.no | Village Name | Village President Name |
|---|---|---|
| 1 | Jalalpur | Kathi Ranjith Kumar |
| 2 | Nagapoor | Embari Naresh |
| 3 | Kisannagar | kanikarapu gangadhar |
| 4 | Balkonda | Kundarapu Srinivas |
| 5 | Itwarpet | Pathkala Limbadri |
| 6 | Bassapur | Gajula Baskar |
| 7 | Chittapoor | Gojur Gangadhar |
| 8 | Srirampoor | Dasa Rakesh |
| 9 | Vannel - B | Nagulapally Devendhar |
| 10 | Bodepally | Morthad Rajkumar |

We sincerely hope and trust you will strengthen the congress party by

**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని గ్రామాల నూతన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులను నియమిస్తూ డిసిసి ప్రెసిడెంట్ నగేష్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా రంజిత్ కుమార్(జలాల్పూర్)నర్సయ్య(నాగపూర్) గంగాధర్ (కిసాన్ నగర్) శ్రీనివాస్(బాల్కొండ) లింబాద్రి (ఇత్వార్ పేట్) భాస్కర్ (బస్సాపూర్) గంగాధర్ (చిట్టాపూర్) రాకేష్ (శ్రీరాంపూర్) దేవేందర్ (వన్నెల్ బి) రాజ్ కుమార్ (బోదేపల్లి)లను నియమించారు.

## కాగజ్‌నగర్‌లో ఆన్‌లైన్

## మట్కా నిర్వహిస్తున్న ఇద్దరి అరెస్ట్

**రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం....**



**పోరు తెలంగాణ ఆగస్టు 29: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్ మట్కా ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దాడానగర్‌కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పల్లెపు రాము (21), పెయింటింగ్ పనివాడు శిలుముల అభిషేక్ (22)లను ఎస్టీ హాస్టల్, జనని హాస్పిటల్ ఎదురుగా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. వారి మొబైల్ ఫోన్లను పరిశీలించగా ఆన్‌లైన్ మట్కాకు సంబంధించిన సమాచారం, కార్యకలాపాలు ఉన్నట్లు గుర్తించి, ఫోన్లను స్వాధీనం చేసుకుని కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆన్‌లైన్ మట్కా, బెట్టింగ్ తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ టౌన్ పోలీసులు తెలిపారు.

## ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

## అవార్డు ను అందుకున్న ప్రముఖులు






**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా ఆగస్టు 29 :** తమిళనాడు హుస్సూర్ పట్టణంలో అమెరికన్ విస్డం పీస్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ ఎల్జిబిత్ థామస్ ప్రొప్రైటర్ జాన్ విల్సన్ లో ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి అనాధ పిల్లలకు ఉచిత విద్య వైద్యం చేయిస్తూ . సామాజిక సేవలో అమెరికన్ విస్డోమ్ పీస్ యూనివర్సిటీలో గౌరవ డాక్టరెట్ అవార్డును కూనూరు యుగంధర్ అందుకున్నారు. సోషల్ సర్వీస్ లో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అమెరికన్ పీస్ యూనివర్సిటీ అవార్డును వరంగల్ జిల్లా సహకారశాఖ అధికారి డాక్టర్ బి సంజీవ్ రెడ్డి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్ అవార్డు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో గాలి మధు యాదవ్ అరుణ్ కుమార్ శ్రీరామ్ కరుణాకర్ స్వామి, నాయకులు పాల్గొన్నారు

## గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ,ఆగస్టు 29(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** గంజాయి సేవిస్తున్న వ్యక్తిని పాల్వంచ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం సీతారాంపట్నం గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, చెట్ల మధ్య నుంచి ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో అతడిని పాల్వంచకు చెందిన లిషెఖ్ షాబిర్ (22)లిగా గుర్తించారు. తాను గంజాయి సేవించినట్లు విచారణలో తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం పంచనామా నిర్వహించి అతడిని పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు భద్రాచలం రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించినట్లు పాల్వంచ టౌన్ పోలీసులు తెలిపారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి

## నివాళులర్పించిన పెయింటర్ యూనియన్ నాయకులు



**పోరు తెలంగాణ నెక్కొండ ఆగస్టు 29 :** నెక్కొండ మండల కేంద్రం రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ పెయింటర్ పోలిశెట్టి విజయ్ గారి తల్లి భారతమ్మ అకాల మరణం చింతిస్తూ తోటి పెయింటర్స్ యూనియన్ నాయకులు ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు భారతమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆమె కుమారుడు పోలిశెట్టి విజయ్ కి మనోధైర్యాన్ని కల్పించాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ పెయింటర్స్ నాయకులు లైశెట్టి వినయ్ మాజీ వార్డ్ నెంబర్ పోలిశెట్టి భాను ప్రకాష్ తాటికాయల యాకయ్య కృష్ణ కందిక శ్రీనివాస్ సింగం కరుణాకర్ పోలిశెట్టి వినయ్ అరుణ్ మోతే యాకయ్య కందిక రాకేష్ తదితరులు భారతమ్మకు నివాళులర్పించారు.

## యూనివర్సల్ బ్యాంక్ 50వ సర్వ సభ్య సమావేశం



**పోరు తెలంగాణ మంచిర్యాల ఆగస్టు 29 :** యూనివర్సల్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వారి 50వ సర్వసభ్య సమావేశము జరిగినది. ఈ సమావేశంలో బ్యాంక్ చైర్మన్ వి .వినయ్ కుమార్ మాట్లాడుతు యూనివర్సల్ బ్యాంకు ఇతర బ్యాంకులతో పోటీ పడుతూ వివిధ రకాల సేవలను ఖాతాదారులకు అందిస్తున్నామని చెప్పారు. 2025 - 2026 ఆర్థిక సంవత్సరంలో భూపాల్ పల్లి, గోదావరిఖని పట్టణములలో బ్యాంకు బ్రాంచీలు ప్రారంభించామని చెప్పారు. బ్యాంకు నుండి మొబైల్ బ్యాంకింగ్,UPI సేవలు కూడా ప్రారంభించామని , ఖాతాదారులు ఈ సేవలను ఉపయోగించు కోవాలని కోరారు. 2025- 2026 సంవత్సరానికి వాటాదారులకు 11శాతం డివిడెండ్ ప్రకటించారు. జిల్లా సహకార శాఖ సూపరిండెంట్ కె. రవీందర్ రావు మాట్లాడుతూ ఈ బ్యాంకు పేద మధ్య తరగతి వర్గాల అభివృద్ధికి సహకారం అందిస్తునదని అన్నారు. బ్యాంక్ సీఈవో కె వి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ బ్యాంకు నుండి లోను తీసుకొన్న వారు సకాలంలో లోను వాయిదాలు చెల్లించాలని లేకపోతే వారి సిబిల్ స్కోర్ తగ్గిపోతుందని అలాగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ చల్లాన్ పేరిట వస్తున్న .ఏపీకే మెసేజ్ లను నమ్మవద్దని అన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు కే సుబ్రహ్మణ్యేశ్వర రావు, జి కృష్ణమూర్తి, ఆర్ ప్రసాద్ రావు, జె . శ్రీదేవి, జి రాజలింగు, బి భాను ప్రకాష్,కే బక్కయ్య, కే రత్నం, కే సుశీల, ఎస్ భాగ్యలక్ష్మి, బ్యాంకు ప్రొఫెషనల్ డైరెక్టర్ అజయ్ గౌడ్, వాటాదారులు పాల్గొన్నారు.

## సీఎం సార్ కు కన్నీటితో వేడుకుంటున్నా బాలిక

**పోరు తెలంగాణ నెక్కొండ ఆగస్టు 29 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నక్కలగుట్ట తండా గ్రామ పంచాయతీకి చెందిన 14 సంవత్సరాల గిరిజన లంబాడ బిడ్డ జాటోత్ పవిత్ర తండ్రి రాములు గత 14 సంవత్సరాలుగా తల సేమియా వ్యాధితో బాధపడుతుంది.. ఇంటికన్నె గ్రామంలోని ప్రాథమి ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి అడ్మిషన్ అయినది ఈ వ్యాధి ముద్రడంతో రెండు కాళ్లు కూడా వంకర అయి నడవలేని స్థితిలో పాఠశాలకు వెళ్లకుండా ఇంటి కె పరిమితమైనది వారి తల్లిదండ్రులకున్న 20 గుంటల భూమిని అమ్మి కూతురి ఆరోగ్యం కై ఖర్చు పెట్టారు నేడు వాళ్ళ పరిస్థితి రెక్కాడితే కానీ డొక్కాడని దుర్భర దారిద్రానికి చేరువైనది కనీసం ప్రభుత్వ పెన్షన్ పొందాలంటే ఆన్లైన్లో తలసేమియాకు అవకాశం లేదు.. గల్లి నుండి కలెక్టర్ వరకు అనేకచోట్ల ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం.... ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం తల సేమియా వ్యాధిగ్రస్తులకు పింఛన్ అవకాశం కల్పించినది.... కానీ సదరన్ క్యాంపుకు వెళ్లాలంటే ఆన్లైన్ చేయించుకోవాలి ఆ అవకాశం వెబ్ సైట్ లో లేకపోవడంతో అప్లికేషన్ తేదీ దగ్గర పడడంతో దిక్కుతోచని స్థితిలో... కన్నీటిపర్వంతో ఇక నా కూతురి కి పింఛన్ రాదు.. ఆరోగ్యం కుదుటపడే అవకాశం లేదు.... చికిత్స చేయించాలన్న చేతుల చిల్లి గవ్వ లేదు అంటూ తల్లిదండ్రులు కన్నీటి పర్వంతో చివరిసారిగా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి స్పందించి పింఛన్ అవకాశం కల్పించగలరని వేడుకుంటున్నారు.... అలాగే నా కూతురు ఆరోగ్య పరిస్థితి చూసి దాతలు దయ తలిచి ఆర్థిక సహాయం చేయాలని ప్రాధాయపడ్డాడు నా కూతురైన పవిత్ర బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అకౌంట్ 73211881442 ఫోన్ పే... గూగుల్ పే 9515446146 కి సహాయం చేసి ఆశీర్వదించగలరని వేడుకుంటున్నారు.....

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా

## తెలుగు భాష,జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు





**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు భాష గొప్పతన్నం గురించి విద్యార్థులు వివరించారు. అదే విధంగా జాతీయ క్రీడా దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ఆవరణంలో క్రీడా విన్యాసాలను నిర్వహించి అతిథులను ఆకట్టుకునారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విఘ్నేశ్వర, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొనారు.

## వన్నెల్ (బి) గ్రామంలో

## హర్ ఘర్ జల్ కార్యక్రమం ఏర్పాటు









**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని వన్నెల్ (బి) గ్రామంలో ప్రతీ ఇంటికీ మిషన్ భగీరథ (హర్ ఘర్ జల్) "ప్రతీ ఇంటికి నీరు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీరు రావడం వల్ల ప్రయోజనాలు, బోరు నీరు,ఫిల్టర్ నీరు త్రాగడం వల్ల నష్టాలు వివరించారు. మైక్రో బయాలజిస్ట్ దినేష్ ఆధ్వర్యంలో టి డీ ఎస్ పరీక్ష ద్వారా నీటిలోని లవణాలను టెస్టు చేసి గ్రామస్తులకు చూపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద,వార్డు సభ్యులు,కార్యదర్శి,మిషన్ భగీరథ ఏ ఈ ఈ వెంకటేశం,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 150 ఏళ్లుగా రాజవంశంలోని మరణాలు

# నిజంగా జరిగిన కథతో తెరకెక్కించారా?

టాలెంటెడ్ నటుడు సుమంత్ కథానాయకుడిగా.. సంతోష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఆధ్యాత్మిక మిస్టరీ థ్రిల్లర్ -మహేంద్రగిరి వారాహి-. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలివు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ వేడుక ఇటీవల ఘనంగా జరిగింది. ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను ఆవిష్కరించారు. -డివైన్ ఎలిమెంట్స్- తో అద్భుతంగా ఉన్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని వెంకీ అట్లూరి ధీమా వ్యక్తం చేశారు. వెంకీ అట్లూరి ఈ చిత్రంలో 150 ఏళ్లుగా ఒక రాజవంశంలో వరుసగా జరుగుతున్న అనుమానాస్పద మరణాల వెనుక ఉన్న అసలు మిస్టరీని ప్రధాన కథాంశంగా చూపించారు. వారణాసి గ్రామదేవతగా, పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరి పర్వతాలపై కొలువుదీరిన వారాహి మాత శాపం వల్లే ఈ రాజకుటుంబంలో మరణాలు సంభవిస్తున్నాయని స్థానికులు నమ్ముతుంటారు. ఈ శాపాన్ని ఛేదించి, మరణాల వెనుక ఉన్న అసలు నిజాన్ని బయటపెట్టేందుకు హీరో దైవశక్తినే ఎదుర్కొనే సాహసం చేయడం కథలోని ప్రధాన ఉత్కంఠను పెంచుతోంది. భక్తి, విశ్వాసం, మిస్టరీ, సస్పెన్స్ ఎలిమెంట్స్‌ను దర్శకుడు సంతోష్ జాగర్లమూడి అద్భుతంగా బ్యాలెన్స్ చేశారు. అయితే -మహేంద్రగిరి వారాహి- చిత్రాన్ని నిజ జీవిత కథ ఆధారంగా తీస్తున్నారా? అని ప్రశ్నిస్తే.. దానికి సమాధానం కానే కాదు. -మహేంద్రగిరి వారాహి- చిత్రం నిజ జీవిత కథ ఆధారంగా తీసినది కాదు. ఇది వారాహి మాత దైవశక్తి.. 150 ఏళ్లుగా ఒక రాజవంశంలో జరుగుతున్న వరుస అనుమానాస్పద మరణాల చుట్టూ అల్లుకున్న ఒక కల్పిత ఆధ్యాత్మిక సస్పెన్స్ మిస్టరీ థ్రిల్లర్ కథాంశం. సినిమా కథ ప్రకారం.. పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరి పర్వతాలపై కొలువుదీరిన వారాహి అమ్మవారి శాపం వల్ల ఒక రాజకుటుంబంలో మరణాలు సంభవిస్తున్నాయని స్థానికులు నమ్ముతారు.

హైదరాబాద్ సోమవారం 11 మే 2026



## ఓణం సెలబ్రేషన్స్‌లో మానస వారణాసి అందాల జాతర!

టాలీవుడ్ అందాల భామ ఫెమినా మిస్ ఇండియాగా మన దేశ గుండెచప్పుడుగా మారిన మానస వారణాసి, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలతో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. పండుగ వేళ కుందనపు బొమ్మలా మెరిసిపోతూ నెటిజన్లను కట్టిపడేసింది. పచ్చని ప్రకృతి ఒడిలో సంప్రదాయ దుస్తుల్లో ఆమె ఇచ్చిన పోజులు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. పద్ధతిగల చీరకట్టులో మానస చందమామలా మెరిసిపోతున్న ఈ క్యూట్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేరళ చీరలో కైపెక్కించే కళ: ఓణం పండుగను పురస్కరించుకుని మానస ఎంచుకున్న అవుట్‌ఫిట్ ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. 'భువి శారీస్' డిజైన్ చేసిన క్లాసిక్ ఆఫ్-వైట్ కేరళ కసవు చీరలో ఆమె మెరిసిపోయింది. ఇక చీర అంచున ఉన్న మెరిసే గోల్డెన్ జరీ బోర్డర్, చిన్న చిన్న చుక్కల డిజైన్ ఆమెకు రాయల్ లుక్‌ను తెచ్చిపెట్టాయి. ఈ కేరళ సంప్రదాయ చీరకట్టులో మానస పక్కా సౌత్ ఇండియన్ రాకుమారిలా కనిపిస్తోందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. గ్రీన్ బ్లౌజ్ కాంబినేషన్ అండ్ రాయల్ జ్యువెలరీ: వైట్ శారీకి కాంబినేషన్‌గా మానస వేసుకున్న డార్క్ గ్రీన్ బ్రోకేడ్ బ్లౌజ్ ఈ ఫోటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోచేతి వరకు ఉన్న ఈ డిజైనర్ బ్లౌజ్‌పై చేసిన వర్క్ ఆమె అవుట్‌ఫిట్‌కు మరింత లుక్‌ని ఇచ్చింది. ఇక దీనికి తోడు మెడలో వేసుకున్న హారం, మ్యాచింగ్ చెవి దిద్దులు, నుదుటన ఎర్రటి బొట్టు, తలలో మల్లెపూలు తురుముకుని పక్కా పండుగ కళను నింపుకుంది. ఇక పచ్చని చెట్ల మధ్య ఆమె చిందించిన చిరునవ్వు నెటిజన్ల మనసులను దోచేస్తోంది. క్యూట్ క్యాప్షన్‌తో ఓణం శుభాకాంక్షలు: ఫోటోగ్రాఫర్ రాహుల్ తీసిన ఈ అద్భుతమైన పిక్స్‌ను షేర్ చేస్తూ మానస ఒక స్వీట్ క్యాప్షన్ జత చేసింది. "హ్యాపీ ఓణం! ఈ రోజు మీకు బంగారంలా మెరిసిపోవాలి, కడుపు నిండా కమ్మటి విందు దక్కాలి" అని రాసుకొచ్చింది. ఇక ఈ పోస్ట్ చూసిన ఫ్యాన్స్ "సూపర్", "బ్యూటిఫుల్", "దేవకన్యలా ఉన్నావు" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తూ లైకుల వర్షం కురిపిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ నుంచి వెండితెర వరకు మానస ప్రయాణం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కెరీర్ ప్రారంభించి, మిస్ ఇండియా 2020 కిరీటాన్ని గెలుచుకున్న మానస, 'దేవకీ నందన వాసుదేవ' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాలో మిత్ర పాత్రలో తన నటనతో అందరినీ అలరించింది. ఇక ప్రస్తుతం శశికుమార్‌తో తమిళ అరంగేట్రం చేస్తూనే, శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్ సరసన నటించే భారీ ప్రాజెక్టును దక్కించుకుంది. వరస ఆఫర్లతో బిజీగా ఉంటూనే, ఇలాంటి క్యూట్ ఫోటోషూట్లతో నెటిజన్లను అలరిస్తున్న మానస వారణాసి రాబోయే రోజుల్లో వెండితెరపై మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

## రక్షా బంధన్ స్పెషల్..చెల్లెళ్ళతో భోగి నుంచి శర్వానంద్ స్పెషల్ పోస్టర్!




నేడు రక్షాబంధన్ కావడంతో పలువురు సెలబ్రిటీలు తమ తోబుట్టువులకు రాఖీ కడుతూ ఈ పర్వదినాన్ని సంతోషంగా సెలబ్రేట్ చేసుకుంటున్న విషయం తెలిసిందే. అటు సినిమాలో కూడా పోస్టర్లను వదులుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు. ఈ క్రమంలోనే విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న శర్వానంద్ తాజాగా నటిస్తున్న చిత్రం భోగి. సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా పై ఇప్పటికే ఎన్నో అంచనాలు నెలకొన్నాయి పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా రక్షాబంధన్ పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. గ్రామీణ నేపథ్యంలో కనిపిస్తున్న శర్వానంద్ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. నిజంగా జరిగిన కథతో తెరకెక్కించారా? రక్షాబంధన్ స్పెషల్.. భోగి నుండి స్పెషల్ పోస్టర్.. తాజాగా రక్షాబంధన్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో శర్వానంద్ తన ఐదుగురు సోదరీమణులతో కలసి కనిపించారు. చుట్టూ తాటి చెట్లు.. మట్టి ఇల్లు.. పల్లెటూరి వాతావరణంలో అన్నయ్య తాటి ముంజలు కొట్టిస్తుంటే.. చేతి ముని వేళ్ళతో చెల్లెళ్లు ఎంతో ఇష్టంగా తింటున్నట్టు ఒక పోస్టర్ విడుదల చేసారు . ఈ పోస్టర్ చూస్తుంటే పాతకాలంలోకి తీసుకెళ్లేలా కనిపిస్తోంది. గ్రామీణ వాతావరణాన్ని.. అప్పటి లైఫ్ స్టైల్ ను ప్రతిబింబించేలా ఈ పోస్టర్ ను చాలా చక్కగా డిజైన్ చేశారు. ఇందులో శర్వానంద్ గంగా అనే పాత్రలో నటిస్తున్నారు . ఈ పోస్టర్తో పాటు "గంగా ఒక్కడే కానీ ప్రాణాలు ఐదు" అంటూ షేర్ చేసిన క్యాప్షన్ ఆకట్టుకుంటుంది. పైగా 1964 ఈ సినిమా కథ సాగుతుందని సమాచారం.. మొత్తానికైతే రక్షాబంధన్ సందర్భంగా విడుదల చేసిన ఈ స్పెషల్ పోస్టర్ మాత్రం సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతోంది. భిన్నమైన గెటప్లో శర్వానంద్.. ఇకపోతే శర్వానంద్ ఎప్పుడు కూడా చాలా క్లాసిక్ లుక్ లో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటారు. అయితే తొలిసారి ఆయన తన లుక్ పూర్తిగా మార్చేశారు. ఇప్పటివరకు వచ్చిన పాత్రలకు భిన్నంగా శర్వా ఈ సినిమాలో కనిపించబోతున్నారని ఈ పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. పల్లెటూరి యువకుడిగా కనిపించబోతున్న శర్వానంద్ కి ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి. భోగి సినిమా షెడ్యూల్.. భోగి సినిమా షెడ్యూల్ విషయానికొస్తే.. ఇటీవలే భారీ క్లైమాక్స్ షెడ్యూల్ ని కూడా పూర్తి చేసుకుంది. దీంతో సినిమా షూటింగ్ కి సంబంధించిన పనులు దాదాపుగా పూర్తయినట్లే అని తెలుస్తోంది. ఇకపోతే ఈ సినిమాని రాఖీ పండుగ సందర్భంగా ఈరోజు రిలీజ్ చేయాలని అనుకున్నారు . కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనులలో ఏర్పడిన జాప్యం వల్లే రిలీజ్ కి కాస్త ఆలస్యం జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీజీ వర్క్ పూర్తవడానికి ఇంకా సమయం పడుతుంది . కాబట్టే రిలీజ్ డేట్ విషయంలో చిత్ర బృందం తొందరపడడం లేదని సమాచారం. ఇక ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్ పై కేకే రాధా మోహన్ నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లో రాబోతున్న ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందో చూడాలి.





### మరి రష్మికను తలపించేలా అందంతో మాయ చేస్తున్న ఈ అమ్మాయి ఎవరో ఇప్పుడు చూద్దాం.

## ఎయిర్పోర్టులో చీరకట్టులో హుందాగా కనిపించిన బ్యూటీ.. ఎవరీ జూనియర్ రష్మిక?

ఐశ్వర్యరాయ్ పోలికలతో ఆకట్టుకుంటూ కళ్లతో మాయ చేస్తూ జూనియర్ ఐశ్వర్యరాయ్ గా స్నేహ ఉల్లాల్ ఎలా అయితే పేరు దక్కించుకుందో.. ఇటీవల కాలంలో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ జూనియర్ అనుష్కగా పేరు సొంతం చేసుకుంది కామాక్షి చౌదరి. ఇక ఇప్పుడు తన అందంతో రష్మికను తలపిస్తూ ఎవరీ జూనియర్ రష్మిక అని అందరిలో ప్రశ్నను చిగురించేలా చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉండగా తాజాగా ఎయిర్ పోర్ట్ లో చీరకట్టులో హుందాగా నడుచుకుంటూ కనిపిస్తూ వచ్చి, అందరిలో అటెన్షన్ క్రియేట్ చేసింది. ప్రతి ఒక్కరు రష్మిక లాగా ఉందే.. ఎవరు ఈ జూనియర్ రష్మిక అంటూ తెగ చర్చించుకుంటున్నారు. మరి రష్మికను తలపించేలా అందంతో మాయ చేస్తున్న ఈ అమ్మాయి ఎవరో ఇప్పుడు చూద్దాం. జూనియర్ రష్మిక అని అందరి చేత పిలిపించుకుంటున్న ఈ అమ్మాయి పేరు భైరవి ఆర్ధ్య. అందం, అభినయంతో ఆకట్టుకుంటూ అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈ చిన్నది చీర కట్టులో ఎయిర్ పోర్ట్ లో కారు వైపు నడుచుకుంటూ వచ్చి కుర్ర కారు హృదయాలను దోచుకుంది. మొత్తానికి అయితే భైరవి లేటెస్ట్ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. భైరవి విషయానికి వస్తే.. ఈమె అస్సాం కి చెందిన అమ్మాయి. ప్రముఖ సింగర్ సునీత కొడుకు ఆకాష్ తన రెండవ చిత్రం 'కొత్త మలుపు' చిత్రంతో హీరోయిన్గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. శివ వరప్రసాద్ దర్శకత్వంలో.. తాటి బాలకృష్ణ నిర్మించిన ఈ చిత్రంతో ఈమె తెలుగు ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసింది. ఇకపోతే ఈ సినిమా జూన్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొన్న ఈమె ఎన్నో విషయాలను పంచుకుంది. నేను అస్సాంకు చెందిన అమ్మాయిని. నా తల్లిదండ్రులు చెల్లెలు ఇప్పటికీ అక్కడే నివసిస్తున్నారు. చిన్నప్పటి నుంచి నటన అంటే ఇష్టం. సినిమాలపై మక్కువ. తెలుగు సినిమాలతో పాటు అనేక సినిమాలు చూస్తూ పెరిగాను. క్రమంగా నటి కావాలనే కోరిక కలిగింది. ఆ కోరికను పట్టుదలతో సహకారం చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఇప్పుడు దానిని నిజం చేసుకోవడానికి ఎంతో కష్టపడ్డాను. ఒకవైపు చదువుతూనే మరొకవైపు ఆడిషన్స్ లో పాల్గొన్నాను. ఆ సమయంలో నాకు తెలుగు రాదు కానీ ఎప్పుడూ నా ప్రయత్నాన్ని వదులుకోలేదు. రెండు మూడు ఏళ్లపాటు ఆడిషన్లకు హాజరవుతూ భాష నేర్చుకోవడానికి తీవ్రంగా కష్టపడ్డాను. ముఖ్యంగా నా చుట్టూ ఉన్నవారితో తెలుగు మాట్లాడడం ప్రాక్టీస్ చేసి, క్రమంగా నేర్చుకున్నాను. ఇక ఆ పట్టుదల , శ్రమ ఫలితమే ఈ సినిమా అంటూ ఆమె చెప్పుకొచ్చింది.

## అప్పుడు ఆమె బ్లాక్‌బస్టర్.. ఇప్పుడు భర్తతో



తొలి చిత్రం 'దేవదాసు'తో బ్లాక్‌బస్టర్ కొట్టినప్పటికీ.. ఆ తర్వాత సరైన విజయం లేక ఇబ్బంది పడుతున్న టైంలో 'రెడీ'తో భారీ విజయాన్ని అందుకున్నాడు. యువ కథానాయకుడు రామ్ కెరీర్లో చాలా స్పెషల్ మూవీ.. రెడీ. తొలి చిత్రం 'దేవదాసు'తో బ్లాక్‌బస్టర్ కొట్టినప్పటికీ.. ఆ తర్వాత సరైన విజయం లేక ఇబ్బంది పడుతున్న టైంలో 'రెడీ'తో భారీ విజయాన్ని అందుకున్నాడు. అన్ని రసాలూ కలిసిన ఈ చిత్రం.. పెద్ద హీరోలు నటించిన సూపర్ హిట్ సినిమాల స్థాయిలో ప్రేక్షకులను అమితంగా అలరించింది. ఈ చిత్రంలో తనతో జంట కట్టిన జెనీలియాకు రామ్ క్లోజ్ ఫ్రెండ్ అయ్యాడు. ఆమెను తన లక్కీ ఛార్మ్‌గా భావిస్తాడు రామ్. ఇప్పటికీ జెన్నీతో రామ్ స్నేహం కొనసాగుతోంది. ఆ స్నేహంతోనే జెన్నీ భర్త రితేష్ దేశ్‌ముఖ్‌కు తెలుగు సినిమాలో అవకాశం కల్పించాడట రామ్. ఈ ఎనర్జటిక్ స్టార్ కెరీర్లో తొలిసారిగా మెగా ఫోన్ పట్టి ఓ సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. 'లోన్ వూల్ఫ్' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా చిత్రీకరణ కోసమే రితేష్ ఇటీవలే హైదరాబాద్‌లో అడుగుపెట్టాడు. ఈ చిత్రంలో రితేష్‌ది నెగెటివ్ రోల్ అని సమాచారం. కొంచెం సైకో లక్షణాలతో ఆ పాత్ర ఉంటుందట. ఇలాంటి పాత్రను రితేష్ బాగా చేయగలడని 'ఏక్ విలన్' సినిమాతోనే రుజువైంది. ఒక దశలో రితేష్ కెరీర్ ముగిసిపోతున్న సంకేతాలు కనిపించాయి కానీ.. స్వీయ దర్శకత్వంలో రూపొందిన మరాఠీ చిత్రం 'వేద్' (మజిలీ రీమేక్)తో భారీ విజయాన్నందుకున్నాడు. ఈ ఏడాది దర్శకుడిగా ఛత్రపతి శివాజీ పాత్రలో నటిస్తూ తీసిన సినిమా కూడా ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. బాలీవుడ్లో అతడికి అవకాశాలకు లోటేమీ లేదు. ఇలాంటి టైంలో తొలిసారిగా నటించబోతున్నాడు రితేష్. ఈ చిత్రాన్ని రామ్ సొంత బేనర్లో నిర్మిస్తుండడం విశేషం. తన సోదరుడే ఈ మూవీని ప్రొడ్యూస్ చేస్తుండగా.. బడ్జెట్ రూ.100 కోట్లని వార్తలు వస్తున్నాయి. ఇందులో రామ్ డిఫరెంట్ లుక్స్, షేడ్స్‌తో సాగే పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది.